RNI No.: TELTEL/2023/90269

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

# TELANGANA SHAAN

Telugu Daily

విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక

నందు రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్ఛార్జ్‌లు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్
నెంబర్: 99637 08331

Malkajgiri | Volume: 3 Issue: 65 | Saturday, June 14, 2025 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/-

మల్కాజిగిరి | సంపుటి : 3 సంచిక : 65 | శనివారం, జూన్ 14, 2025 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /-

### 297కు చేరిన విమాన మృతుల సంఖ్య...

## ఘటనాస్థలానికి చేరుకున్న ప్రధాని మోడీ





**అహ్మదాబాద్:** అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాదంలో మృతుల సంఖ్య 297కు పెరిగింది. విమానంలో ఉన్న 242 మందిలో 241 మంది మరణించినట్లు ఎయిర్ ఇండియా నిర్ధారించబడింది. ఒక్క ప్రయాణీకుడు మాత్రమే ఈ విషాదం నుండి బయటపడ్డాడు. మృతులలో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. ఓ మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలడంతో మరో 56 మంది మరణించారు. కాగా, అహ్మదాబాద్‌లో దిగి ప్రమాద స్థలానికి ప్రధాని నరేంద్ర మోడీ చేరుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధాని కలిసి పరామర్శించనున్నారు. కాగా, నిన్న హోంమంత్రి అమిత్ షా సంఘటనా స్థలాన్ని సందర్శించారు.సంఘటనకు సంబంధించిన వివరాలపై ఆయన ఆరా తీశారు. ఇప్పటికే ఈ ఘటనపై దర్యాప్తు కోసం ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.

### ఇంకా దొరకని విమానం బ్లాక్ బాక్స్...

## కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

**అహ్మదాబాద్:** అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ఇప్పుడు బ్లాక్ బాక్స్ కీలకంగా మారింది. అసలు ప్రమాదం ఎందుకు జరిగింది?.. ఘటన సమయంలో విమానంలో ఏం జరిగిందో తెలియాలంటే బ్లాక్ బాక్స్ చాలా అవసరం. కానీ ఇప్పటివరకు అది దొరకలేదు. బ్లాక్ బాక్స్ దొరికిందని వస్తున్న వదంతులను ఎయిర్ ఇండియా కొట్టిపారేసింది. ఏం జరిగిందనే దాని గురించి కీలకమైన సమాచారాన్ని అందించే విమానం బ్లాక్ బాక్స్‌ను ఇంకా స్వాధీనం చేసుకోలేదని ఎయిర్ ఇండియా తెలిపింది. బ్లాక్ బాక్స్ ఇంకా దొరకలేదని.. దానికోసం ఘటనాస్థలంలో సెర్చ్ చేస్తున్నట్లు వెల్లడించింది. మరోవైపు, ఈ ఘటనపై దర్యాప్తు కోసం ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని వేసింది. ఇప్పటికే దర్యాప్తు బృందం సంఘటనాస్థలానికి చేరుకుని కీలక ఆధారాలను సేకరిస్తోంది. శుక్రవారం ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించిన ప్రధాని అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన వారిని పరామర్శించారు.



తర్వాత ఈ ఘటనపై అధికారులతో సమావేశమై సమీక్షించారు. కాగా, గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మృతుల సంఖ్య 297కు చేరుకుంది.

### అమ్మమ్మ బర్త్ డే సెలబ్రేట్ చేసేందుకు వచ్చి...


## లండన్‌కు తిరిగి వెళ్తుండగా...

**అహ్మదాబాద్:** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం.. ఎన్నో కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. తమ అమ్మమ్మ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరిపేందుకు ఇండియాకు వచ్చి ఇద్దరు మనవరాళ్లు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల లండన్ నుంచి అహ్మదాబాద్ కు వచ్చిన ఇద్దరు యువతులు.. తమ అమ్మమ్మ బర్త్ డేను సెలబ్రేట్ చేసి గురువారం తిరుగు పయనమయ్యారు. లండన్‌కు తిరిగి వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా విమానం ఎక్కి బయల్దేరారు. ఇంతలోనే విమానం కూలిపోవడంతో వారితోపాటు విమానంలో ప్రయాణిస్తున్న అందరూ మరణించారు. ఈ ఘటనలో ఒకే ఒక ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 297 మంది మరణించగా.. మరికొంత మంది గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంపై ఉన్నతస్థాయి కమిటితో ప్రభుత్వం దర్యాప్తు చేయిస్తోంది.



### విమాన ప్రమాదంలో కుటుంబం మొత్తం మృతి.. సెల్ఫీ ఫోటో వైరల్

**అహ్మదాబాద్:** అహ్మదాబాద్‌లో జరిగి ఘోర విమాన ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో ఓ కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయింది. రాజస్థాన్‌లోని బన్స్వారాకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మరణించారు. వృత్తిరీత్యా లండన్‌లో స్థిరపడాలని బయల్దేరిన డాక్టర్ ప్రతీక్ జోషి, ఆయన భార్య డాక్టర్ కోమి వ్యాస్ వారి ఇద్దరు కుమారులు నకుల్, ప్రద్యుత్.. కూతురు మిరాయ మృతి చెందినట్లు గుర్తించారు. ప్రమాదానికి ముందు తమ పిల్లలతో కలిసి ఈ జంట విమానంలో దిగిన ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీరితో సహా రాజస్థాన్‌కు చెందిన మొత్తం 10 మంది ఈ ఘటనలో మృతి చెందారు. కాగా, విమాన ప్రమాదంలో మొత్తం 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది మరణించగా.. మెడికల్ కాలేజీపై కూలడంతో మరో 24 మంది మృతి చెందారు. మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణి కూడా ఉన్నారు. అయితే, ఈ ఘటనలో ఒకే ఒక వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు.



## మృత్యుంజయుడితో మాట్లాడిన ప్రధాని మోడీ





**అహ్మదాబాద్:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుండి తప్పించుకుని ప్రాణాలతో బయట పడిన వ్యక్తిని ప్రధాని మోడీ కలిశారు. విమాన ప్రమాద బాధితులను పరామర్శించేందుకు ప్రధాని శుక్రవారం అహ్మదాబాద్‌కు వెళ్లారు. మొదట సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించిన ఆయన.. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఈ ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలిసి పరామర్శించారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణిస్తున్నవారిలో అందరూ చనిపోగా.. విశ్వాస్ కుమార్ రమేష్ అనే వ్యక్తి ఒక్కడే ప్రాణాలతో బయటపడిన సంగతి తెలిసిందే. ఆస్పత్రికి వెళ్లిన ప్రధాని.. అక్కడ చికిత్స పొందుతున్న విశ్వాస్ ను పరామర్శించి అతనితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా, ఘనలో ఇప్పటివరకు మృతుల సంఖ్య 297కు చేరుకుంది. విమానంలో ఉన్న 242 మందిలో 241 మంది మరణించినట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. మృతులలో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలడంతో మరో 56 మంది మరణించారు. ఈ ఘటనపై దర్యాప్తు కోసం ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.

### మాకూ మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం...

## రేవంత్‌కు మాదిగ ఎమ్మెల్యేల థ్యాంక్స్



**హైదరాబాద్ :** మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి చోటు కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ మాదిగ ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలోఈ ఎమ్మెల్యేలు సిఎంతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ ను దుశ్శాలువతో సత్కరించారు. కాగా ఇటీవల జరిగిన కేబినెట్ విస్తరణలో మాదిగ సామాజికి వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కు అవకాశం దక్కింది. ఆయనకు ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ లు, ట్రాన్స్ జెండర్స్ శాఖలను అప్పగించారు దీంతో అడ్లూరి లక్ష్మణ్ సహా పలువురు మాదిగ సామాజిక ఎమ్మెల్యేలు ఇవాళ సీఎంను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలే యాదయ్యతో పాటు మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మిక్కిలినేని మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా:** మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మనుచౌదరి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పాత కలెక్టర్ గౌతం పొట్రూ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గురువారం సాయంత్రం మనుచౌదరిని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో మిక్కిలినేని మనుచౌదరి జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో గౌతం పొట్రూ నుంచి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ మను చౌదరి ముందుగా కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన అర్చకులు కొత్త కలెక్టర్ కు వేదోచ్చరణ మంత్రాలతో కలెక్టరేట్ లో పూర్ణకుంభ స్వాగతం పలికారు. నూతన కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీవోలు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఎమ్మార్వోలు, పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. పాత కలెక్టర్ గౌతంను సత్కరించి వీడ్కోలు పలికారు.



తెలంగాణ షాన్

## సంపాదకీయం

### ఆరోపణలపై దృష్టి పెట్టని ఇసి

మహారాష్ట్రలో 2024 అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో బయటపడిన లోపాలపై లోక్‌సభ విపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇబ్బందికరమైన ప్రశ్నలను లేవనెత్తారు. అవి నిర్దిష్టమైన అంశాలు సాధారణ ఎన్నికలకు, అసెంబ్లీ ఎన్నికలకు మధ్య ఓటర్ల జాబితాలో అసాధారణంగా ఓటర్లు పెరగడం, పోలింగ్ రోజు సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటు వేయడం, పోలింగ్ ప్రక్రియకు సిసిటివి అనుసంధానం నివారిస్తూ 1961నాటి ఎన్నికల నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సవరించడం, ఈ అంశాలపై రాహుల్ ప్రశ్నలు లేవనెత్తారు. 2024 లోక్‌సభ, శాసనసభ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లోనే మహారాష్ట్రలో 41 లక్షల మంది కొత్త ఓటర్లు చేరడంపై రాహుల్ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఇది అద్భుతమైన పెరుగుదల అని ఆయన పరిశీలనా పరంగా వ్యాఖ్యానించారు. ఈ ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ సూటిగా సమాధానం చెప్పలేక ప్రతివిమర్శలు చేస్తోంది. వాస్తవంగా పరిశీలిస్తే 2019 శాసనసభ ఎన్నికల్లో (%ఖుంంవఎశ్రీఎ వశ్రీవషఱశీఅం%) మహారాష్ట్రలో నమోదైన ఓటర్ల సంఖ్య 8.98 కోట్లు అని, ఇది 2024 మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల నాటికి 9.29 కోట్లకు పెరిగిందని ఎన్నికల కమిషన్ ధ్రువీకరించింది. 2024 నవంబర్ శాసనసభ ఎన్నికల నాటికి ఈ సంఖ్య 9.70 కోట్లకు పెరిగింది. ఐదేళ్లలో 31 లక్షలు పెరిగితే కేవలం ఐదు నెలల్లో 41 లక్షలు పెరగడం ఆలోచించాల్సిందే. 2024 లో మహారాష్ట్రలో సగటున గంటకు 58 లక్షల మంది ఓటర్లు తమ ఓట్లను వేశారని ఎన్నికల కమిషన్ పేర్కొంది. దీని ప్రకారం చివరి రెండు గంటల్లోనే 116 లక్షల మంది ఓటర్లు ఓటు వేసి ఉండేవారు. అప్పుడు 76 లక్షల మంది ఓటర్ల పెరుగుదలపై పూర్తిగా నమ్మకం కుదిరేది. కానీ ఓటర్ల సంఖ్య పెరుగుదల రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతిగా లేదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఎక్కడైతే బలహీనంగా కనిపించిందో ఆ 85 నియోజకవర్గాల్లోని 12,000 బూత్‌ల్లో ఈ పెరుగుదల కేంద్రీకృతం కావడం అనుమానాలకు తావిస్తోంది. ఐదు నెలల్లో ఓటర్ల సంఖ్యలో ఈ అసాధారణ పెరుగుదల ఎలా జరిగిందో కనుగొనడం ఎన్నికల కమిషన్ బాధ్యత. ఇది ఎన్యూమరేటర్లు తమ పనిని అంకిత భావంతో చేయలేదని స్పష్టమవుతోంది. ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని కూడా రాహుల్ తప్పు పట్టారు. సెలెక్షన్ ప్యానెల్‌లో చీఫ్ జస్టిస్ కూడా భాగంగా ఉండాలని సిఫార్సు చేస్తూ 2023లో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పును కేంద్రం బేఖాతరు చేయడం రాహుల్ ఆక్షేపించారు. గతంలో ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల పనితీరుపై బిజెపి, కాంగ్రెస్‌లతో సహా రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేశారు. పరిపాలన, సాంకేతిక భద్రతా చర్యలకు సంబంధించి పరిగణనలోకి తీసుకుంటే చాలా ఫిర్యాదులు పరిశీలనకు నిలబడలేదు. కాంగ్రెస్ ఇప్పుడు ఎన్నికల ప్రక్రియపై దృష్టి కేంద్రీకరించింది. ఎత్తి చూపించిన ప్రాథమిక సమస్యలను ఎన్నికల కమిషన్ పరిష్కరించవలసి ఉంది. సాధారణ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో నమోదైన ఓటర్ల జాబితాలను పరిశీలిస్తే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగినట్టు ప్రాథమిక విశ్లేషణలో బయటపడింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్త ఓటర్లు చాలా ఎక్కువగా నమోదయ్యారు. సాధారణ ఎన్నికల తరువాత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేవలం ఆరు నెలల్లోనే 39 లక్షల మంది కన్నా ఎక్కువ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారు. ఇదే విధంగా 2014 లోనూ కనిపించింది. దాదాపు 4 మిలియన్ ఓటర్లు పెరగడం భారీ సంఖ్యే. ఈ నేపథ్యంలో జాబితాల పరిశీలనకు ఎన్నికల కమిషన్ ముందస్తుగానే మెషిన్ రీడబుల్ డేటా విడుదల చేయాలి. సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్ల సంఖ్య అమాంతంగా, అసాధారణంగా పెరిగిపోయిందన్న వాదన వినిపిస్తుంటే, ఎలక్షన్ కమిషన్ డేటా మాత్రం మహారాష్ట్రలో సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్ల సంఖ్య చెప్పుకోదగినంతా పెరగలేదని చెబుతోంది. ఎన్నికల కమిషన్ యాప్ నుంచి వెలువడిన ఈ తాత్కాలిక ఓటింగ్ సంఖ్య మొత్తం పూర్తిగా కచ్చితమని చెప్పలేం. మనుషులు నమోదు చేసిన సంఖ్యపైనే ఇవి ఆధారపడి ఉంటున్నాయి. మెషిన్ కచ్చితంగా లెక్కించిన సంఖ్యతో పోలిస్తే కొన్ని వ్యత్యాసాలు కనిపిస్తాయి. కొంత ఆలస్యంగా ప్రతి ఎన్నికల బూత్ నుంచి 17సి డేటా ద్వారా వచ్చిన ఖరారైన గణాంకాలు తాత్కాలిక ఓటింగ్ శాతం గణాంకాలపై ఆధారపడడం తప్పు. ఓటింగ్ పూర్తయిన తరువాత పోలింగ్ అధికారి పోలైన మొత్తం ఓట్ల సంఖ్యను బూత్ లెవెల్ ఏజెంట్లకు తెలియజేయాలి. దీనివల్ల పారదర్శకత ఏర్పడుతుంది.

# బడిబాటలో ముళ్ళు, రాళ్లు

పేదవాళ్ళకైనా, పెద్దవాళ్ళకైనా ఒకే చదువు, ఒకే బడి అది కామన్ స్కూల్ విధానంలో అందరికీ సమానంగా అందించబడాలన్న రాజ్యాంగ స్ఫూర్తి పాలకుల విధానాల వల్ల నీరుగారిపోయింది. పర్యవసానంగా డబ్బులు ఉన్నవాళ్లకి కార్పొరేట్ విద్య, ఏ ఆధారం లేని పేద బడుగు బలహీన వర్గాల బిడ్డలకు ప్రభుత్వ విద్య. రెండు రకాల, రెండు గ్లాసుల విధానం లాగా రెండు 'క్లాస్'ల విధానం కొనసాగుతున్నది. నీళ్లు, నిధులు, నియామకాలతోపాటు విద్య, వైద్య రంగాల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సకల జనుల స్వప్నం నెరవేరుద్ది అనుకున్నాం. విద్యారంగం ఆంధ్ర వలసాధిపత్యం కార్పొరేటీకరణ కబంధహస్తాల నుండి బయటపడి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పలుమార్లు అన్నట్లు తెలంగాణలో విద్య అందరికీ, సమానంగా అందించబడు తుంది అన్న కల నెరవేరకపోగా, దశాబ్ది తెలంగాణ పాలన అనంతరం తెలంగాణ విద్యారంగం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కన్నా వెనుక ఉండటం అత్యంత విచారకరమైన సందర్భం.

నూతనంగా అధికారంలోకి వచ్చిన తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని సమీక్షిస్తూ, దాన్ని మూలాలను మార్చే ఒక ప్రయత్నంలో భాగంగా ఒక విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అభినందించదగ్గ, ఆహ్వానించదగ్గ అంశమే. అయితే ఆ విద్యా కమిషన్ సూచించినట్టుగా మండలానికి మూడు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, ప్రీ ప్రైమరీ స్కూల్స్ దశలవారీగా ఏర్పాటు చేయడానికి సూచించిన బడ్జెట్‌ను ఆమోదించకపోవడం విచారకరం. తాము అధికారంలోకి రావడానికి 15% విద్యారంగానికి నిధులు కేటాయిస్తామని చెప్పిన వాగ్దానం సగానికి మించి ఆమోదించబడలేదు. ఇందుకు భిన్నంగా అసలు రాష్ట్రంలో వివిధ యాజమాన్యాల్లో కొనసాగుతున్న విద్యారంగాన్ని ఒక గొడుగు కిందికి తీసుకురావాల్సిన విధానం పోయి ఇప్పటికీ ఇంకా రెసిడెన్షియల్, మోడల్, ప్రభుత్వ, ప్రైవేటు, కెజిబివి, లోకల్ బాడీ తదితర రూపాల్లో విద్య అందించబడటం అసమానతల్ని పెంపొందిస్తున్నది. కులానికో రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టి అన్ని కులాలకు సంబంధించిన గ్రామీణ ప్రాంతంలో అందరూ కలిసి చదువుకునే పాఠశాలల వ్యవస్థను క్రమంగా కూలదోస్తూ వస్తున్నారు.

వీటిని సరి చేయవలసిన విద్యారంగా విధానాలు మరొక కొత్త రూపాన్ని యంగ్ ఇండియా ఇనిషియేటివ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (వైఐఆర్ఎస్) పేర నియోజకవర్గానికి ఒక పాఠశాల అది 25 ఎకరాలతో 200 కోట్ల రూపాయలతో నిర్మితం కాబోతున్నది. దీన్ని ప్రభుత్వం సంకల్పిస్తున్నట్టుగా ఆయా వర్గాలకు దోహదపడుతుందన్న ఒక అంశం ఆహ్వానించదగ్గది అయినా అదే కోవలో ఆయా వర్గాలకు, అందరికీ అలాంటి విద్య అందకుండా కొందరికి మాత్రమే అందించే దిశలో మిగిలిన పాఠశాలలల్ని పట్టించుకొని స్థితి కొనసాగుతుంది. గత ప్రభుత్వం మన ఊరు మన బడి కింద కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి ఫ్యాన్లు, రంగులు వేసి ఇతర అంశాలు వదిలేస్తే, అవి అలాగే నిర్లక్ష్యంలో అది రూ. 200 కోట్లు ఒక నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోకి పాఠశాలకు రూ. 50 లక్షలు కేటాయించినా ఆ పాఠశాల మౌలిక వసతుల్ని పెంపొందిస్తూ పాఠశాలను ఉన్నతీకరించవచ్చు.

ఇందుకు భిన్నంగా అసలు విద్యార్థుల సంఖ్య పెరగకపోవడానికి కారణాలు అన్వేషిస్తూనే పెంచుకోవడానికి ఒక అవకాశం ఇవ్వవలసిన సందర్భంలో ముందే వర్క్ అడ్జెస్ట్‌మెంట్ కోసం ఉపాధ్యాయులను తరలిస్తూ పాఠశాలలను మూసివేసే నిర్ణయం అయితే ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు జులై 15 వరకు పొడిగించడం ఒక ఆహ్వానించదగ్గ. అయితే ఈ వెసులుబాటును నిజంగానే మొన్నటిదాకా పొందిన శిక్షణాల ప్రేరణతోపాటు బడిబాటలో చూపిస్తున్న చొరవతో విద్యార్థుల సంఖ్యను పెంచుకుంటూ పాఠశాలలను నిలబెట్టే ఒక ప్రయత్నం ఉపాధ్యాయ వర్గం నిర్విరామంగా చేయవలసి అట్లా నిలదొక్క లేకపోతే మూసివేత తప్ప గురవుతున్న పాఠశాలల్ని స్థానిక ప్రజల సహకారం ప్రమాణాల పెంపుదలతో ప్రయత్నించకపోతే అనివార్యంగా ప్రభుత్వం కోరుకుంటున్నా మూసివేత కొనసాగే ప్రమాదం ఉంది.

ఎప్పటిలాగే ప్రతి సంవత్సరం జరిగే తంతులాగే విద్యా రంగం పాఠశాల ప్రారంభోత్సవానికి ముందు బడిబాట పేరిట జయశంకర్ సార్ స్ఫూర్తితో ఓ ప్రచారపర్వం ఇప్పుడు ఊరూర ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామసభల పేర కొనసాగుతున్నది. మే నెల మధ్యలో దాదాపు లక్షన్నర ఉపాధ్యాయులకి



రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతలుగా ఐదు రోజుల చొప్పున ఆయా సబ్జెక్టులలో నైపుణ్యాలను పెంపొందించడం కోసం శిక్షణా తరగతులు జరిగాయి. ఆ శిక్షణా తరగతుల్లో అదే పనిగా పదేపదే చెప్పిన అంశాలనే మళ్లీమళ్లీ చెప్తున్నా ఆ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు కాస్త ప్రేరణ పొందుతున్నా తీరా బడి దాకా వచ్చాక బడిలో బడిబాటలో కొనసాగుతున్నా ఎందుకు విద్యార్థుల సంఖ్య పెరగటంలేదు. విద్యారంగం ఎదుర్కొంటున్న ఆయా సమస్యల్ని పరిష్కరించుకోకుండా ప్రజలు, ప్రభుత్వం టీచర్ల మీద విసురుతున్న రాళ్లు, ముళ్లను ఏరకుండా ఇవాల్టి ప్రభుత్వ విద్యారంగాన్ని బాగుపరచుకునే స్థితి లేదా ప్రమాణాల్ని పెంచడానికి విద్యార్థుల సంఖ్య తగ్గిపోకుండా ఉండడం సాధ్యం కాదు.

ఇన్ని సమస్యల మధ్య కూడా ప్రభుత్వం ఇవాళ కొత్తగా వచ్చిన విద్య అధికారుల పట్టింపు వల్ల కొత్త వరవడిలో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతోపాటు ప్రమాణాలను పెంచడానికి బడిబాట ఒక రకంగా ప్రభుత్వ టీచర్లు సవాలుగా స్వీకరించవలసి ఉన్నది. అన్ని వసతుల తరగతితో విద్యార్థుల హాజరు, టీచర్ల హాజరు సరిగ్గా ఉన్నటువంటి పాఠశాలల్లో కూడా ఎందుకు విద్యా ప్రమాణాలు పెరుగుతలేదు? అందుకు కారకులు ఎవరో సమీక్షించుకోవాల్సి ఉంది. అలాగే ఆయా స్థితిగతుల్ని బాగు చేయడానికి ప్రభుత్వం ఆయా పాఠశాలలను ఉన్నతీకరించడానికి పర్యవేక్షణతోపాటు భౌతిక వనరుల్ని సామర్థ్యాలను పెంచడానికి నిధులు పెంచవలసి ఉన్నది. ఏ అర్హతలు లేని, కనీస వేతనం, సెలవులు, ఉద్యోగ భద్రత లేని ప్రైవేటు టీచర్లు ఎంత లేదన్నా కొంతమేర కనీస సామర్థ్యాలు సాధిస్తున్నప్పుడు, అవన్నీ ఉండి బడికి వచ్చే పిల్లలు కనీసం చదవడం, రాయడం లక్షల్లో జీతాలు పొందుతున్న టీచర్లు, ఆ జీతాలు ఆ పిల్లల తల్లిదండ్రుల రక్తమాంసాల చమట బిందువులేనని గుర్తించి బాధ్యతాయుతంగా పని చేయడంవల్ల మాత్రమే ప్రభుత్వపాఠశాలలను కాపాడుకోగలం. ఇవాళ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే ప్రయత్నం అటు ప్రభుత్వం, ఇటు టీచర్లు, విద్యార్థి సంఘాలు, పౌరసమాజం ఒక బాధ్యతగా స్వీకరించకపోతే భవిష్యత్తులో మళ్లీ వెసలుబాటు ఉన్న వర్గాలకు తప్ప బడుగు బలహీన పేద వర్గాల పిల్లలు బడికి దూరం అయిపోయి ఓ అంధకార బంధురమైన విద్యా విలువలు లేని సమాజ నిర్మాణంలో పునాదిరాళ్లను వేసినట్లే.

## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**ఉప్పల్, జూన్ 13:** నాచారం రాఘవేంద్ర నగర్ నుండి ఇందిరానగర్ వైపుకు వెళ్లే దారిలో ఆర్ఎస్ తిరుమల టవర్స్ నుండి శాంతి గార్డెన్స్ వరకు వివిధ కారణాలవల్ల భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టలేదు. పది లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా భూగర్భ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టడం జరిగింది. జరుగుతున్న పనులను శుక్రవారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. తొందరలోనే సిమెంటు రోడ్డు కూడా వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, బారసా నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, రఫీక్, రహీం, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి :కత్తర్ల కిరణ్ కుమార్ యాదవ్



**హైదరాబాద్, తెలంగాణ షాన్, జూన్ 13:** వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా గొర్రెల కాపరులు మరియు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యాదవుల యువ సంఘం సభ్యుడు కత్తర్ల కిరణ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, వర్షాకాలంలో ఎదురయ్యే ప్రమాదాలను నివారించడానికి కొన్ని ముఖ్యమైన సూచనలను ఆయన అందించారు.

**గొర్రెల కాపరులకు ప్రత్యేక సూచనలు:**
వర్షాకాలంలో గొర్రెల కాపరులు తమ పశువుల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలని కిరణ్ కుమార్ యాదవ్ సూచించారు. "వర్షం పడినప్పుడు గొర్రెలకు త్వరగా జబ్బులు వచ్చే అవకాశం ఉంది. వాటిని తడిసిన ప్రదేశాలలో ఉంచకుండా, పొడి మరియు సురక్షితమైన ఆశ్రయం కల్పించాలి. అలాగే, పశువులకు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి మరియు అవసరమైన టీకాలు వేయించాలి" అని ఆయన పేర్కొన్నారు.

**చిన్నపిల్లల భద్రతకు ప్రాధాన్యత:**
వర్షాకాలంలో చిన్నపిల్లల భద్రత అత్యంత ముఖ్యమని కిరణ్ కుమార్ యాదవ్ నొక్కి చెప్పారు. "వర్షం పడినప్పుడు విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలు చాలా ప్రమాదకరంగా మారతాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను కరెంటు స్తంభాల దగ్గర, నీరు నిలిచిన ప్రదేశాలలో ఆడుకోకుండా చూడాలి. విద్యుత్ షాక్‌ల నుండి పిల్లలను కాపాడటానికి తగిన జాగ్రత్తలు తీసుకోవడం మనందరి బాధ్యత" అని ఆయన అన్నారు.

**ఆరోగ్యకరమైన అలవాట్లు – వేడి నీటి వినియోగం:**
ఆరోగ్యపరంగా వర్షాకాలంలో వేడి చేసిన నీటిని మాత్రమే తాగాలని కిరణ్ కుమార్ యాదవ్ ప్రజలకు సూచించారు. "వర్షాకాలంలో నీటి కాలుష్యం ఎక్కువగా ఉంటుంది. కాచి చల్లార్చిన లేదా వేడి చేసిన నీటిని తాగడం ద్వారా నీటి ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించవచ్చు. ఇది టైఫాయిడ్, కలరా వంటి వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవడానికి సహాయపడుతుంది" అని ఆయన వివరించారు. కిరణ్ కుమార్ యాదవ్ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, పైన పేర్కొన్న జాగ్రత్తలను పాటించి సురక్షితంగా ఉండాలని కోరారు.

## గంజాయి కేసులో ప్రధాన నిందితుడు వేముల జాన్ సహా ఐదుగురు అరెస్ట్: 10.440 కేజీల గంజాయి స్వాధీనం

**మేడ్చల్–మల్కాజ్‌గిరి తెలంగాణ షాన్, జూన్ 13:** మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలోని ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు జరిపిన దాడుల్లో ప్రధాన నిందితుడు వేముల జాన్ బనియన్ ఏ జాన్ (A1) తో పాటు అతని అనుచరులైన ఆథవ మోహన్ వెంకట్ (A2), మనీష్ ఉపాధ్యాయ్ (A3), జూపల్లి రవితేజ ఏ జాక్ (A4), దాసరి విశాల్ (A5) లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 10.440 కేజీల ఎండు గంజాయి, రెండు వాహనాలు (ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం), మరియు ఐదు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

మల్కాజ్‌గిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చెంగిచెర్ల చెరువు సమీపంలో బహిరంగ ప్రదేశంలో ఈ దాడులు నిర్వహించారు.

**నిందితుల వివరాలు మరియు వారి నేర చరిత్ర:**
వేముల జాన్ బనియన్ ఏ జాన్ (A1): సఫిల్‌గూడకు చెందిన 29 ఏళ్ల జాన్, ఈ కేసులో ప్రధాన నిందితుడు. ఒడిశాలోని కోరాపుట్ జిల్లా, సుంకి గ్రామానికి చెందిన జైన్ మామా (ప్రస్తుతం పరారీలో ఉన్నాడు) నుండి గంజాయిని కొనుగోలు చేసి రైలు మార్గం ద్వారా హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఇతను గంజాయిని మనీష్, విశాల్, మోహన్ వెంకట్, మరియు జూపల్లి రవితేజలకు పంపిణీ చేసేవాడు. జాన్ గతంలో ఘట్‌కేసర్, ముషీరాబాద్, కుషాయిగూడ పోలీస్ స్టేషన్లతో పాటు మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్‌లలో దోపిడీ, స్నాచింగ్ కేసులలో నిందితుడు.

ఆథవ మోహన్ వెంకట్ (A2): కమలానగర్, ECIL పోస్ట్‌కు చెందిన 29 ఏళ్ల మోహన్ వెంకట్, జాన్‌తో కలిసి సఫిల్‌గూడ ప్రాంతంలో గంజాయి విక్రయించేవాడు. వీరు అప్పుడప్పుడు గంజాయి కోసం ఒడిశాకు వెళ్లేవారు. మోహన్ వెంకట్ కూడా ఘట్‌కేసర్ మరియు లాలాగూడ పోలీస్ స్టేషన్లలో గతంలో గంజాయి మరియు దోపిడీ కేసులలో నిందితుడు.

మనీష్ ఉపాధ్యాయ్ (A3): చెంగిచెర్ల, ద్వారకా నగర్, ఫేజ్–2 కు చెందిన 26 ఏళ్ల మనీష్, జాన్ నుండి గంజాయిని కొనుగోలు చేసి చెంగిచెర్ల ప్రాంతంలో విక్రయించేవాడు. ఇతను కూడా ఘట్‌కేసర్ మరియు లాలాగూడ పోలీస్ స్టేషన్లలో గతంలో గంజాయి కేసులలో నిందితుడు.

జూపల్లి రవితేజ ఏ జాక్ (A4): మౌలాలి, గాయత్రీ నగర్‌కు చెందిన 27 ఏళ్ల రవితేజ, జాన్ నుండి గంజాయిని కొనుగోలు చేసి రాంపల్లి ప్రాంతంలో



విక్రయించేవాడు.

దాసరి విశాల్ (A5): చెంగిచెర్ల, సాయి దుర్గా నగర్ కు చెందిన 21 ఏళ్ల విశాల్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుతూ జాన్‌తో కలిసి చెంగిచెర్ల ప్రాంతంలో గంజాయిని విక్రయించేవాడు. ఇతను ఫోన్‌పే ద్వారా డబ్బు బదిలీ చేసి, నగదును జాన్‌కు తిరిగి ఇచ్చేవాడు.

నిందితులు (15) గ్రాముల చిన్న ప్యాకెట్‌లను ఒక్కొక్కటి రూ. 1000/- చొప్పున విక్రయిస్తున్నారని, గంజాయి అమ్మకం నుండి వచ్చే లాభంలో ఒక్కొక్కరు 10% వాటాను తీసుకుంటున్నారని విచారణలో తేలింది.

నూతన చట్టాల ప్రకారం, ఈ సోదాలు మరియు స్వాధీనం చేసుకునే ప్రక్రియను వీడియో రికార్డ్ చేశారు. నిందితులపై NDPS చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, గౌరవనీయమైన కోర్టు ద్వారా రిమాండ్ చేశారు.

ఈ దాడులలో ఘట్‌కేసర్ ఎక్సైజ్ స్టేషన్ నుండి సీఐ రవి, ఎస్ఐ నందిని, ఎస్ఐ సంగీత మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ ప్లాట్‌ఫామ్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి



**సికింద్రాబాద్ తెలంగాణ షాన్, జూన్ 13:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్ నంబర్ 6 & 7 మధ్యలో నిన్న మధ్యాహ్నం 1:35 గంటలకు ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడి వయసు 40–45 సంవత్సరాల మధ్య ఉంటుందని, అనారోగ్య కారణాల వల్ల సహజ మరణం పొంది ఉండవచ్చని పోలీసులు తెలిపారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదు.

ఆనవాళ్లు: మృతుడు సుమారు 5.5 అంగుళాల ఎత్తు, కోల ముఖం కలిగి ఉన్నాడు. నలుపు రంగు ప్యాంటు, బూడిద రంగు స్వెటర్, కాకి రంగు గీతల టీ–షర్ట్ ధరించి ఉన్నాడు. అతని ఛాతీపై "SAKKSHITHA" అనే టాటూ, కుడి చేతిపై తమిళ భాషలో మరో టాటూ ఉన్నాయి.

మృతుడి ఆచూకీ తెలిసినవారు 8712658581 లేదా 8712513719 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డెంగ్యూ టెన్షన్...



**మెదక్ :** వర్షాకాలం వచ్చింది అంటే చాలు దోమల బెడద స్టార్ట్ అవుతుంది. అలాగే డెంగ్యూ, మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా మొదలవుతాయి. డాక్టర్స్, నిపుణులు కూడా డెంగ్యూ పట్ల అస్సలు నిర్లక్షయం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ముందు నుండే జాగ్రత్తలు తీసుకూలికోవడం మంచిది అంటున్నారు. నిజానికి డెంగ్యూ వల్ల ప్రాణాలు కోల్పోతున్నవారి సంఖ్య కూడా అధికంగానే ఉంటుంది. అందికే.. ఇప్పుడు వర్షాకాలం మొదలయ్యింది కాబట్టి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని చెప్తున్నారు. దోమల ద్వారా సంక్రమించే ఒక అంటువ్యాధి. ఆడ ఈడిస్ ఈజిప్టి , ఈడిస్ ఆల్బోపిక్టస్ అనే దోమలు కుట్టడం వల్ల ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఈ దోమలు కొన్నిసాలు జికా వైరస్ , చికెన్‌పాక్స్‌ను వైరస్ ను కూడా వ్యాప్తి చెందిస్తాయి. ఇది ప్రాణాంతకం కూడా కావచ్చు. కాబట్టి, మనం నివసించే ప్రదేశాలు ఎప్పుడు దోమలు వ్యాప్తి చెందకుండా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. డెంగ్యూ వ్యాధి లక్షణాల్లో ప్రధానమైనది జ్వరం, తీవ్రమైన తలనొప్పి ఉంటుంది. చర్మంపై దద్దుర్లు, కీళ్లనొప్పులు, కండరాల నొప్పులు ఎక్కువగా ఉంటాయి. ఎలాంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం అస్సలు నిర్లక్ష్యం చేయకూడదని చెప్తున్నారు డాక్టర్స్.డెంగ్యూ వ్యాధి నివారణకు వ్యాక్సిన్ లేదు. కేవలం జ్వరం యొక్క లక్షణాలను బట్టి మాత్రమే ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. అందుకే ఇది ప్రాణాంతకంగా మారింది. కాబట్టి, డెంగ్యూ వ్యాధికి చికిత్స కంటే నివారణ చాలా ప్రధానం. కాబట్టి, వర్షాకాలం వచ్చింది అంటే డెంగ్యూ లాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం మంచిది. ముందుగా మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ఇంట్లోకి దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. బకెట్లు , డ్రమ్ములలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. లేదండి అవి దోమల వ్యాప్తికి కారణం అవ్వొచ్చు. రాత్రి పడుకునేటప్పుడు దోమతెరలు వాడటం మంచిది. సాయంత్రం అవగానే కిటికీలు, తలుపులు మూసివేయండం మంచిది. ముఖ్యంగా పిల్లల పట్ల జాగ్రత్త మంచిది. ఇలాంటి చిన్న చిన్న నివారణ చర్యలు చేపట్టడం వల్ల డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా చూసుకోవచ్చు.

# క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు స్వీయ పరీక్ష తప్పనిసరి

## -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ :** పోలీస్ మున్సిపల్ సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం కరీంనగర్ మహిళలు స్వీయ పరీక్ష ద్వారా రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించవచ్చని, తద్వారా ప్రాణాపాయ ముప్పు తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సనా చారిటబుల్ ట్రస్ట్, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్, మున్సిపల్ మహిళా సిబ్బందికి నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గురువారం నిర్వహించిన సభ ద్వారా ఈ విషయం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా కూడా ఉచిత వైద్య పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తున్నామని, మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోటి మహిళలకు కూడా క్యాన్సర్ స్వీయ పరీక్ష పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. సనా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరాల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తే వ్యాధి నిర్ధారించేందుకు మొబైల్ బస్ కూడా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ బస్సులోని పరికరాల ద్వారా క్యాన్సర్ వ్యాధిని సత్వరమే గుర్తించవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్‌పేయి మాట్లాడుతూ. 800 మంది మున్సిపల్ కార్మికులతో పాటు సుమారు 1500 మంది మహిళా సిబ్బందికి వివిధ రకాల క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. ఎక్కడ క్యాంపు ఏర్పాటు చేసినా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనా ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు సురభి సత్తయ్య, కోఆర్డినేటర్ సురభి నరసమ్మ, ఎం.ఎన్.జె వైద్యులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ సుస్మితరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ డొకా లేని పంట : హరీష్ రావు



**సిద్దిపేట :** నారాయణ రావు పేట మండలం గోపులాపూర్ లో అయిల్ ఫామ్ తోట లో తొలి గెలల కొత కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.హరీష్ రావు మాట్లాడుతూ పనికి సత్ఫలితమే వచ్చినప్పుడే నిజమైన సంతృప్తి సార్దకత. సిద్దిపేట రైతుల్లో నమ్మకం. స్థిర మైన ఆదాయం కొరకే అయిల్ ఫామ్ సాగు. కండ్ల ముందు రైతులు ఫలితాలు అనుభవిస్తుంటే ఒకవైపు సంతోషము కలుగుతుంది, మరోవైపు నా కల నిజమైంది. ఆయిల్ పామ్ డొకా లేని పంట. భారత దేశంలో ఎక్కడ లేని ఆయిల్ పామ్ ప్యాక్టరీ నీ నర్మేట లో 350కోట్ల తో నిర్మిస్తున్నాం. ఆయిల్ పామ్ పంటకు రాళ్ల వాన వరం, చీడపీడల బాధ లేదు. అశ్వారావుపేట లో రైతుల తరహాలో సిద్దిపేట రైతులు అభివృద్ధి చెందాలని నా కోరిక. ఈ పంటకు చాలా సబ్సిడీలు ఉన్నాయి రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ పంట సుమారు 30ఏండ్ల వరకు ఉంటుంది,రాను రాను ఆదాయం కూడా పెరుగుతుంది. అయిల్ పామ్ సాగు వల్ల స్థిరమైన ఆదాయం వస్తుంది. రైతు పరిస్థితి ఆరాటకు మీద ముళ్ళు వంటింది, ఆయిల్ పామ్ సాగు వల్ల ఉద్యోగి జీవితం తరహాలో 30ఏండ్ల పాటు ఆదాయం వస్తుంది. కేంద్ర ప్రభుత్వం రిఫైనరీలకు కొమ్ము కాస్తుందా రైతులకు కొమ్ము కాస్తుందా చెప్పాలి. కేంద్రం ఏడాదిలో లక్షా కోట్ల నూనె గింజలను ఇతర దేశాల నుండి కొనుగోలు చేస్తోంది. కాంగ్రెస్ వచ్చాక ఆయిల్ పామ్ పంటను పట్టించుకోవడం లేదు బిఆర్ఎస్ హయాంలోనే సాగు పెరిగింది. వరిపంట వేస్తే రెండు పంటలకు 50వేలు వస్తె ఆయిల్ పామ్ సాగు వల్ల లక్ష 50వేల లాభం వస్తుందని అన్నారు.జిల్లాలోనే ఈ గ్రామ 50మంది రైతులు 150ఎకరాలు అతి ఎక్కువగా ఆయిల్ పామ్ సాగు చేశారు. ఈ మండల రైతులు ఇంకా ఎక్కువగా ఆయిల్ పామ్ సాగు చేయాలి. పదవులు ఉంటాయి పోతాయి, రైతులకు సేవ చేయడం అనేది చరిత్రలో శాశ్వతంగా ఉంటుంది. యువత ఆన్ లైన్ గేమ్స్ ఆడి జీవితాలు నాశనం చేసుకొంటున్నారు. యువత గంజాయి వ్యసనాలకు దూరంగా ఉండండని అన్నారు.

# ఎన్నికల హామీలను అమలుపరచడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## -హామీలను అమలు చేసి సంబరాలు చేసుకోవాలి

## -వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్

**తుగ్గలి :** సార్వత్రిక శాసనసభ,పార్లమెంటు లకు సంబంధించిన ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి పార్టీలు పూర్తిగా విఫలం చెందాయని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ అన్నారు.గురువారం జీ.ఎర్రగుడి గ్రామంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఒక సంవత్సరం అవుతున్నా ఇంతవరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు.ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలైన 50 సంవత్సరాల దాటిన బీసీలకు పింఛన్ మంజూరు చేస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు.18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ 1500 ఇస్తానన్న హామీ నెరవేర్చలేదన్నారు. ఉచిత బస్సు హామీ నెరవేర్చలేదన్నారు. రైతులకు రూ 20 వేలు ఇస్తామన్న ఇంతవరకు ఒక్క రూపాయి రైతు ఖాతాలోకి జమ చేయలేదన్నారు.ఒక ప్రభుత్వ ఉద్యోగం కూడా నిరుద్యోగులకు ఇవ్వలేదన్నారు.రూ 3 వేలు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వలేదన్నారు.విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కూడా చెల్లించలేదన్నారు.కనీసం ఒక రేషన్ కార్డు కానీ,ఒక పక్కా గృహం కానీ,ఒక కొత్త పింఛన్ గాని కూటమి ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు.ఇవేకాక ఇంకా 124 హామీలు ఇచ్చారని వాటిలో ఏ ఒక్కటి హామీ కూడా నెరవేర్చలేదన్నారు.ఎన్నికల హామీలను నెరవేర్చిన తర్వాత టిడిపి నాయకులు సంబరాలు చేసుకోవాలని,ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడంతో ప్రజలు కూటమి పార్టీలపై విసిగించుకుంటున్నారని అన్నారు.ఈ హామీలు అమలు చేసే దాకా వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతుందని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ తెలిపారు.

# రేవంతే తెలంగాణ రాష్ట్రానికి శత్రువు

## -మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ లో చిట్ చాట్ చేశారు. గల్లీలో గలీజ్ దందా లు చేస్తూ ఢిల్లీ లో గులాం గురి చేస్తున్నట్లు ఆయన తీరు ఉందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం,కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్ కోసం రెండు రోజులు ఢిల్లీ లో పడిగాపులు కాసి అపాయింట్మెంట్ దొరకని ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్ కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్ సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీ లు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్ గిరి లో ఈటల రాజేందర్ ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డి ని నిలబెట్టారు. కిషన్ రెడ్డి ని గెలిపించడానికి బిఅరేస్ లో ఉన్న దానం ని సికింద్రాబాద్ లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డి కి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్ కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ పై పోటీకి నిలిపారని అన్నారు.ఇలా నిజామాబాద్ లో అరవింద్ పై,మెదక్ లో రఘునందన్ పై ,ఆదిలాబాద్ లో నగేష్ లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బలహీన అభ్యర్థులను నిలబెట్టాడు. 8 బీజేపీ ఎంపీ లలో 7 మందిని రేవంత్ రెడ్డి ఏ గెలిపించారు. బీజేపీ ని పెంచటానికి బీజేపీ ఎంపీ లు గెలిచిన చోట నిజమాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాలో రేవంత్ రెడ్డి మంత్రి పదవులు ఇవ్వడం లేదు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డి పై ఈగ వాలనివ్వడం లేదు. స్వయంగా ప్రధాని మంత్రి మోడీ గారు ఎలక్షన్ ప్రచారం లో తెలంగాణ లో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.ఓటు కు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీ కి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకదు కానీ ప్రధాని ని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్ మెంట్ ఎలా దొరుకుతుంది. బండి సంజయ్ ఒపెన్గానే రేవంత్ రెడ్డి ని పదవి కాపాడు కోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్ ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్ బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీ లో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటున్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా ? నేను బీజేపీ స్కూలో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీ లో అన్నారు. హైదరాబాద్ లో అన్నది మోడీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడినదు. బీజేపీ లోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టున్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ ని నమ్మకండి..కాంగ్రెస్ ని ఖతం చేసి బీజేపీ లోకి పోతారు. కేసీఆర్ తెలంగాణ కు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సంధర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన నువ్వు తెలంగాణ కు శత్రువు.ఆంధ్ర ప్రదేశ్ కి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంను 4 వ ప్లేస్ కు, జీడీపీ లో 4 వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13 వ స్దానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువని అన్నారు .

# 3 నెలల రేషన్ ఇంకా తీసుకోలేదా : మీకో బిగ్ అలర్ట్



**హైదరాబాద్ :** తెలంగాణలో మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొన్ని చోట్ల స్టాక్ లేకపోవడంతో సమస్యలు తలెత్తాయి. రేషన్ అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.రేషన్ పంపిణీ గడువు ముగిస్తే, ఇక రేషన్ తీసుకోలేమని కంగారు పడుతున్నారు. ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో రేషన్ పంపిణీ గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ జూన్ 30వ తేదీలోపు వారి కోటా పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. 3 నెలల స్టాక్ అందుబాటులో ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు అన్ని రేషన్ షాపులు పని చేస్తాయన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చౌక ధరల దుకాణాలు తెరిచే ఉంటాయని అధికారులు వెల్లడించారు.హైదరాబాద్ జిల్లా పరిధిలో దాదాపు 48శాతం కార్డుదారులకు 3 నెలల రేషన్ సరుకులను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి కార్డు దారునికి రేషన్ సరుకులు అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలాగే రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేలా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. కార్డుదారులు రేషన్ బియ్యాన్ని ఎవరికైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బియ్యం విక్రయించిన వారు పట్టుబడితే కార్డు రద్దు చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.వర్షా కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 3 నెలల రేషన్ ను జూన్ లోనే పంపిణీ చేయాలని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే. కేంద్రం సూచనలతో తెలంగాణ ప్రభుత్వం మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. జూన్, జూలై, ఆగస్ట్ కోటా సన్న బియ్యాన్ని ఈ నెలలోనే పంపిణీ చేస్తోంది. బయోమెట్రిక్ ద్వారా నెలనెలకు ధ్రువీకరణ వేర్వేరుగా చేయాలని అధికారులు సూచించారు.

# ప్రధాని నరేంద్రమోడీ ఆరా



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే, ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద వివరాలు, సహాయక చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని మంత్రి రామ్మోహన్ నాయుడు కార్యాలయం అధికారికంగా వెల్లడించింది.క్షేత్రస్థాయిలో సహాయక, పునరావాస కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించేందుకు తాను తక్షణమే అహ్మదాబాద్‌కు బయలుదేరుతున్నట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధానమంత్రి, ప్రమాద బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను వెంటనే అందించాలని మంత్రికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు.ప్రమాద విషయం తెలియగానే, అన్ని సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయని, సమన్వయంతో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మంత్రి కార్యాలయం పేర్కొంది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. నగరంలోని మేఘాణి ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే విమానం నుంచి దట్టమైన నల్లటి పొగలు కిలోమీటర్ల దూరం వరకు వ్యాపించాయి. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది.ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రమాద సమయంలో విమానంలో సుమారు 290 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం దాదాపు 300 మంది ప్రయాణికులను తీసుకెళ్లగల సామర్థ్యం కలది. లండన్‌కు సుదూర ప్రయాణం కావడంతో విమానంలో పూర్తిస్థాయిలో ఇంధనం నింపి ఉంది. ఈ కారణంగానే, విమానం కూలిపోయిన వెంటనే భారీ పేలుడు సంభవించి, పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు.ప్రమాద విషయం తెలిసిన వెంటనే అత్యవసర సహాయక బృందాలు, అగ్నిమాపక శకటాలు, అంబులెన్సులు ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. దట్టమైన పొగలు, మంటల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు సమాచారం. ఇప్పటివరకు ఈ ప్రమాదంలో ప్రాణనష్టానికి సంబంధించి ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు

# పసుపుమయమైన పత్తికొండ

## -ఘనంగా టిడిపి శ్రేణుల ఏడాది పాలన విజయోత్సవ ర్యాలీ.

**పత్తికొండ :** కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి కావడంతో కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీను నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని స్థానిక టిడిపి కార్యాలయం నుండి నాలుగు స్తంభాల సర్కిల్ వరకు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీను వారు నిర్వహించారు.ఈ ర్యాలీ సందర్భంగా పత్తికొండ మొత్తం పసుపుమయంగా మారిపోయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్,టిడిపి నాయకులు అనిల్ చౌదరి లు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తప్పకుండా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని వారు తెలియజేశారు.వైసిపి వారు బురద చల్లే రాజకీయాలను మానుకోవాలని వారు హితవు పలికారు. పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాం బాబు ఆధ్వర్యంలో పత్తికొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు రామకృష్ణ,తిరుమలేష్, మధు,ఆదినారాయణ,షఫీ,సూరి తదితరులు పాల్గొన్నారు.

# కొండను తవ్వి ఎలుకను పట్టిన కేబినెట్ విస్తరణ



**హైదరాబాద్ :** తెలంగాణలో ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ జరిగింది. కొత్తగా ముగ్గురు మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి తన కేబినెట్‌లోకి తీసుకున్నారు. అయితే వారికి శాఖల కేటాయింపునకు మూడు రోజుల సమయం పట్టింది. ఇందుకోసం అధిష్టానం.. క్షీరసాగర మథనం చేసినంత బిల్డప్ ఇచ్చింది. కానీ చివరకు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా శాఖలు కేటాయించింది.తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలతో జూన్ 8న మంత్రివర్గ విస్తరణ చేశారు. ఏడాదిన్నర పాలనలో మంత్రివర్గ విస్తరణ అనేకమార్లు వాయిదా పడింది. చివరకు అధిష్టాన్ గ్రీన్ సిగ్నల్‌తో ఆరు ఖాళీల్లో మూడు భర్తీ చేశారు. ఇద్దరు ఎస్సీలు, ఒక బీసీకి పదవి ఇచ్చారు. అయితే వారికి శాఖల కేటాయింపునకు సీఎం రేవంత్ మళ్లీ ఢిల్లీ వెళ్లాల్సి వచ్చింది. అధిష్టానం కూడా ముగ్గురికి పదవులు ఇచ్చేందుకు మూడు రోజులు మేధో మథనం చేసింది. చివరకు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఎలాంటి మార్పులు లేకుండా ముగ్గురికి శాఖలు కేటాయించింది. దీంతో ముగ్గురు కొత్త మంత్రులకు శాఖలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఈ కేటాయంపు ప్రక్రియలో కాంగ్రెస్ అధిష్టానం సీనియారిటీ, అనుభవం, పార్టీ లోయల్టీని దష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంది. కొత్త మంత్రులకు కేటాయించిన శాఖలు ఇవీ..ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, కొత్త మంత్రులకు కేటాయించిన శాఖల వివరాలు ఇలా ఉన్నాయి.గడ్డం వివేక్: కార్మిక, మైనింగ్ శాఖలువాకిటి శ్రీహరి: పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలుఅడ్లూరి లక్ష్మణ్: ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖశాఖల కేటాయింపుపై పార్టీలో హాట్ టాపిక్‌కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు అంశం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియలో ఎవరికి ఏ శాఖ దక్కుతుందనే చర్చలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. పార్టీ అధిష్టానం ఈ కేటాయంపులపై లోతైన చర్చలు జరిపి, సమతుల్యతను కాపాడేలా నిర్ణయాలు తీసుకుంది.శాఖల కేటాయింపు విషయంలో సమగ్ర చర్చల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లారు. మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో ఆయన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో శాఖల కేటాయింపుపై విస్తతంగా చర్చించి, అంతిమ నిర్ణయానికి వచ్చారు.కాంగ్రెస్ అధిష్టానం ఈ శాఖల కేటాయింపు విషయంలో సీనియారిటీ, అనుభవం, ప్రాంతీయ సమతుల్యతను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంది. ఈ కేటాయంపులు పార్టీలో ఐక్యతను, రాష్ట్రంలో పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.తెలంగాణ కేబినెట్ విస్తరణ తర్వాత ప్రస్తుతం ఉ న మంత్రుల శాఖలు కూడా మారుతాయని అంతా భావించరు. ఈమేరకు అధిష్టానం కూడా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఢిల్లీకి పిలిపించింది. దీంతో చాలా మంది శాఖలు మారుతాయన్న సంకేతాలు వెలువడ్డాయి. కానీ అధిష్టానం మాత్రం పెద్ద హైప్ తీసుకొచ్చి.. తుస్సుమనిపించింది. ప్రస్తుత మంత్రుల శాఖలు మార్చకుండా.. కొత్తవారికి శాఖలు కేటాయించింది.కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో సమర్థవంతమైనతీరుకు దోహదపడుతుందని భావిస్తున్నారు.

# వైఎస్ నుంచి విజయ్ రూపానీ వరకు...



**హైదరాబాద్ :** మనదేశంలో గతంలో చోటు చేసుకున్న విమాన ప్రమాదాలలో చాలామంది రాజకీయ ప్రముఖులు కన్నుమూశారు. ఇందులో సినీ రంగానికి చెందిన వారి కూడా ఉన్నారు. దివంగత ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. కేంద్ర మాజీ మంత్రి మాధవరావు సింధియా కూడా విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. పార్లమెంట్ స్పీకర్ జిఎంసి బాలయోగి కూడా విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా ఈ తరహా ప్రమాదంలోనే కన్నుమూశారు. దోర్జీ ఖండు, ఓపి జిందాల్, విజయ్ రూపాని వంటి రాజకీయ ప్రముఖులు కూడా విమాన ప్రమాదాలలో దుర్మరణం చెందారు. మన దేశాన్ని చెందిన మొట్టమొదటి సిడిఎస్ బిపిన్ రావత్, అనుశాస్త్రవేత్త హోమి జే బాబా, సినీనటి సౌందర్య విమాన ప్రమాదాలలో దుర్మరణం పాలయ్యారు. ఇక ప్రఖ్యాత వైద్యుడు నాయుడమ్మ విమానంలో ప్రయాణిస్తుండగా గుండెపోటు రావడంతో ఆయన దుర్మరణం పాలయ్యారు.. ఇక అహ్మదాబాద్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఘటన మన దేశ చరిత్రలో అత్యంత విషాదం నింపింది. అక్కడ దృశ్యాలు చూస్తుంటే వెన్నులో వణుకు పుడుతోంది. విమానాలు మాత్రమే కాదు. హెలికాప్టర్ ప్రమాదాల్లోనూ వీరు చనిపోయారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పదవిలో ఉండగానే హెలికాప్టర్ క్రాష్ అయి చనిపోయారు. అంతకు ముందు లోక్ సభ స్పీకర్ గా పని చేసిన జీఎంసీ బాలయోగి కూడా హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. విమాన ప్రమాదాల్లో అయితే అత్యంత ప్రముఖులు పనిచోయారు. భారత అణు శాస్త్రవేత్తగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన హోమీ జహాంగీర్ భాభా ఎయిర్ ఇండియా ఫ్లైట్‌లో ప్రయాణిస్తూ స్విస్ ఆల్ప్స్ పర్వత శ్రేణిలో కుప్పకూలిపోవడంతో మరమించారు. ఇది 1966లో జరిగింది. విమానం జెనీవా ఎయిర్ కంట్రోల్‌తో సమాచార లోపం కారణంగా కూలిపోయింది. మొత్తం 117 మంది మరణించారు. హోమీ బాబా మరణం భారత అణు కార్యక్రమానికి ఆటంకం కల్పించింది. 1973లో జరిగిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ప్రమాదంలో కుమార మంగళం బిర్లా చనిపోయారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో స్టీల్ మంత్రిగా ఉన్నారు. 1980లో ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో జరిగిన ప్రమాదంలో చనిపోయారు. ఢిల్లీ ఫ్లైయింగ్ క్లబ్‌కు చెందిన పిట్స్ ఎా-2ం గ్లైడర్‌ను నడుపుతూ మరణించారు. అతను ప్రమాదకరమైన మాన్యువర్‌లు చేస్తుండగా ఈ ఘటన జరిగింది. 1994లో పంజాబ్ గవర్నర్ విధులతో పాటు హిమాచల్ ప్రదేశ్ యాక్టింగ్ గవర్నర్ ఉన్న సురేంద్ర నాథ్, తన కుటుంబంలోని 9 మంది సభ్యులతో సహా, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సూపర్-కింగ్ విమానంలో ప్రయాణిస్తూ హిమాచల్ ప్రదేశ్‌లోని పర్వతాల్లో కూలిపోవడంతో మరణించారు. ఇక కాంగ్రెస్ నాయకుడు , మాజీ కేంద్ర మంత్రి మాధవరావు సింధియా, కాన్పూర్‌కు వెళుతున్న చార్టర్డ్ సెస్నా విమానం యూపీలోని మెయిన్ పురీ సమీపంలో ఒక గ్రామంలో కూలిపోవడంతో మరణించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు , లోక్‌సభ స్పీకర్ జీ.ఎం.సీ. బాలయోగి, హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. లోక్‌సభ స్పీకర్‌గా అతని మరణం జాతీయ రాజకీయాలలో గణనీయమైన నష్టం చేసింది. రముఖ దక్షిణ భారత నటి మరియు భారతీయ జనతా పార్టీ సభ్యురాలు సౌందర్య, ఎన్నికల ప్రచారంలో భాగంగా బెంగళూరు నుండి కరీంనగర్‌కు వెళుతున్న హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. హర్యానా పవర్ మంత్రి మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త ఓ.పి. జిందాల్, హర్యానా వ్యవసాయ మంత్రి సురేంద్ర సింగ్‌తో కలిసి, ఢిల్లీ నుండి చండీగఢ్‌కు వెళుతున్న హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య కారణంగా కూలిపోవడంతో మరణించారు. ఇక ఏపీ సీఎం హోదాలో ఉన్న వై.ఎస్. రాజశేఖర రెడ్డి, చిత్తూర్ జిల్లాకు వెళుతున్న బెల్ 430 హెలికాప్టర్ నల్లమల్ల అడవుల్లో కూలిపోవడంతో మరణించారు. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి డోర్జీ ఖండూ, పవన్ హన్స్ హెలికాప్టర్‌లో ప్రయాణిస్తుండగా, గ్రౌండ్ కంట్రోల్‌తో సంబంధం కోల్పోయిన తర్వాత కూలిపోయింది. ఐదు రోజుల తర్వాత శిథిలాలు కనిపెట్టారు. భారతదేశం యొక్క మొదటి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (అఆూ) జనరల్ బిపిన్ రావత్, తన భార్య మధులికా రావత్‌తో సహా 12 మందితో కలిసి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మి-17ఎ5 హెలికాప్టర్ లో వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. అహ్మదాబాద్ లో జరిన విమాన ప్రమాదంలో విజయ్ రూపానీ చనిపోయారు. గుజరాత్ కు 2016-2021 వరకు విజయ్ రూపానీ సీఎంగ వ్యవహరించారు. అలాగే 2004లో అరుణాచల్ ప్రదేశ్ మంత్రి డెరా నటుంగ్, మేఘాలయ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మంత్రి సి. సంగ్మా, హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.

# మూడో తరం...కాకా ఫ్యామిలీకి కలిసొస్తున్న కార్మిక శాఖ




**అదిలాబాద్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంకు 4సార్లు మంత్రిత్వ శాఖ దక్కడం చర్చనీయాంశంగా మారింది. అందులో మూడుసార్లు కార్మిక శాఖ చెన్నూర్ నియోజకవర్గానికే దక్కింది. 1962లో చెన్నూర్ ఎస్సీ నియోజకవర్గం ఏర్పడగా.. 1967-1972 వరకు కోదాటి రాజమల్లు ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. అయితే ఇందులో ముఖ్యంగా ఒకే శాఖను తండ్రి, ఇద్దరు కొడుకులు నిర్వహించడం ఒక రకంగా చరిత్రలో రికార్డే.. కాక వెంకటస్వామి కుటుంబ సభ్యులు ఈ రికార్డును సృష్టించారు. ఈ ముగ్గురు కూడా కార్మిక శాఖ మంత్రులుగా నియామకం కావడం రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా మారింది.గడ్డం కుటుంబానికి కార్మిక శాఖ కలిసి వస్తోంది. అటు తండ్రి, ఇటు కుమారులు ఇద్దరూ ఆ శాఖ మంత్రులుగా పని చేయడం గమనార్హం. తండ్రి వెంకట స్వామి కేంద్ర, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా చేయగా.. కొడుకులు ఇద్దరూ రాష్ట్ర కార్మిక మంత్రులుగా నియామకం అయ్యారు.కార్మిక నేతగా ఎదిగిన వెంకటస్వామి ఒకసారి రాష్ట్ర, రెండు సార్లు కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా నియమితులయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 101 కార్మిక సంఘాలకు అధ్యక్షునిగా కొనసాగిన ఏకైక నాయకుడు కాకా వెంకటస్వామి. 1973, 1995లలో కేంద్ర కార్మిక మంత్రిగా పనిచేశారు. 1978లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మిక శాఖ బాధ్యతలు చేపట్టారు.ఇక గడ్డం వెంకట స్వామి పెద్ద కుమారుడు గడ్డం వినోద్ రాష్ట్ర కార్మిక మంత్రిగా పనిచేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో వినోద్ 2004 నుండి 2009 వరకు కార్మిక శాఖ మంత్రిగా పనిచేసారు. ప్రస్తుతం 2025లో ఆయన తమ్ముడు గడ్డం వివేక్ సైతం కార్మిక శాఖ మంత్రిగా నియమితులు కావడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలువురు సీనియర్ నేతలు ఆ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కార్మిక శాఖ మంత్రి పదవి చెన్నూర్ నియోజకవర్గానికి దక్కడం కూడా ఇది మూడో సారి కావడం గమనార్హం. చెన్నూర్ నియోజకవర్గంలో మొదటగా 1985 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోడ జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోదాటి ప్రదీప్ పై గెలిచి.. నందమూరి తారక రామారావు మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఇక గడ్డం వినోద్ సైతం 2004లో చెన్నూర్ నుండే ఎమ్మెల్యేగా గెలుపొంది 2009 వరకు డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు.ఇప్పుడు ఆయన తమ్ముడు గడ్డం వివేక్ సైతం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూర్ నుండి గెలుపొంది సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 2025లో కార్మిక శాఖ మంత్రిగా నియమితులయ్యారు. మూడుసార్లు చెన్నూర్ నియోజకవర్గానికి కార్మిక శాఖ మంత్రి పదవి దక్కడంతో సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వివేక్ వెంకటస్వామి.. చెన్నూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి దశలో నడిపించే దిశగా, కార్మికుల సమస్యలను పరిష్కరించి, వెన్నుదన్నుగా నిలవాలని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వరంగల్ లో మరో ఆర్టీసీ డిపో



ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రజా రవాణాను మెరుగుపరచడం, మారుమూల ప్రాంతాలకు కూడా అనుసంధానాన్ని కల్పించడం, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని అందించడం లక్ష్యంగా పలు చర్యలు చేపడుతోంది. ఈ దిశగా కొత్త బస్సుల కొనుగోలు, బస్సు డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్ల ఆధునీకరణ, అలాగే సిబ్బంది నియామకాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందిపాతబడిన బస్సుల స్థానంలో ఆధునిక సాంకేతికతతో కూడిన, పర్యావరణ హితమైన బస్సులను ప్రవేశపెడుతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎయిర్ కండిషన్డ్ బస్సులు, స్లీపర్ బస్సులు, విద్యుత్ బస్సులను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇది ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాన్ని అందిస్తూనే.. కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడుతుంది. ప్రజారవాణాను మరింత విస్తృతం చేయడానికి ప్రభుత్వం కొత్త బస్సు డిపోలను ఏర్పాటు చేస్తోంది. తాజాగా ములుగు జిల్లా ఏటూరునాగారంలో 99వ ఆర్టీసీ డిపోకు నేడు శంకుస్థాపన చేశారు. రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ డిపో ద్వారా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని ఏటూరునాగారం ప్రజలకు రవాణా కష్టాలను తీర్చనున్నారు. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ట్విట్టర్ వేదికగా వివరాలు వెల్లడించారు.ములుగు జిల్లాలో ఆర్టీసీ బస్సు డిపోకు శంకుస్థాపన సందర్భంగా ములుగు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు. ఈ బస్సు డిపో ద్వారా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని ఏటూరు నాగారంలో బస్సు డిపో నెలకొల్పడంతో అక్కడి ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలో కూడా ప్రజా రవాణాను మెరుగుపర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త బస్సులు ,కొత్త డిపోలు,కొత్త బస్ స్టేషన్‌ల అభివృద్ధి ,కొత్త నియామకాలు చేపడుతుంది.' అని పొన్నం ట్వీట్ చేశారు.బస్సు డిపోలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా బస్ స్టేషన్ల ఆధునీకరణపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రయాణికులకు మెరుగైన వెయిటింగ్ రూమ్‌లు, పరిశు భ్రమైన మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులను కల్పించడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది.

# నా పోరాటం ఇక్కడితో ఆగదు..ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర పోస్ట్

**హైదరాబాబ్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని కీలకమైన నేతల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ కూడా ఉన్నారు. వీరిలో ఇప్పటికే ఒకరు మంత్రి వర్గంలో ఉండగా మరొకరు ఎమ్మెల్యేగా ఉన్నారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఈయన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు ఉన్న పలుకుబడి, ప్రజాదరణతో ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన బాధ్యతలను విజయవంతం చేసిన ఆయన మంత్రి పదవిపై అనేక ఆశలు పెట్టుకున్నారు. కానీ సామాజిక సమీకరణల నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ విస్తరణలో ఆయనకు చోటు దక్కకపోవడంతో రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. దీంతో పార్టీ పెద్దలు ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగించారు.అయితే, సామాజిక సమీకరణల నేపథ్యంలో కేబినెట్‌లో చోటును కోల్పోయిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇవాళ ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన వారికి ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం చేకూరాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. తనకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదని.. ప్రజల పట్ల తన నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల తన కలలే తనకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. అదే కారణంగా తాను తిరిగి కాంగ్రెస్ పార్టీకి వచ్చానని రాసుకొచ్చారు. తాను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతానని తెలిపారు. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో తాను ఎప్పటికీ ముందుంటానని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. తన రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదని? కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుందని.. తాను కూడా అదే మార్గాన్ని ఎంచుకున్నాని రాజగోపాల్ రెడ్డి తాను చేసిన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# సర్కారీ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ...



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రభు త్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ కు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తు తం ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా ప్రైవేట్ స్కూళ్లలో నర్స రీ, ఎల్‌కెజి, యుకెజి తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్ల వయసు నిండగానే తల్లిదండ్రు లు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూ పుతున్నారని, దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటే టా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావించిన రా ష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల్లో ప్రైమరీ ప్రైమరీ ప్రా రంభించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతు లు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. 202526 విద్యాసంవత్సరానికి సంబంధించి నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని జిల్లా విద్యాధికారులు(డిఇఒ)లకు సూ చించింది.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు, ఇంగ్లీష్ మీడియం విద్య లేకపోవడమే విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి ప్రధా న కారణాలు ప్రభుత్వం గుర్తించినట్లు తెలుస్తోంది.2022-23 విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పా ఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించింది. అ యినప్పటికీ విద్యార్థుల సంఖ్య పెరగకపోగా, తగ్గు తూ వచ్చింది. తాజాగా రాష్ట్రంలో 210 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని నిర్ణయించిన నేపథ్యంలో సర్కారు బడుల్లో వి ద్యార్థులు సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అయితే ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించాలన్న ఉత్తర్వు లు ఆలస్యంగా వెలువడినట్లు తెలుస్తోంది. గురువారం(జూన్ 12) నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండగా, బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే తమ పిల్లలను ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలనుకునే విద్యార్థులు ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల్లో లేదా అంగన్‌వాడీల్లో చేర్పించినట్లు తెలుస్తోంది. కొత్త ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ఈసారి ఎంతమంది వి ద్యార్థులను తల్లిదండ్రులు చేర్పిస్తారో వేచిచూడా లి. అయితే ప్రయోగాత్మకంగా ఈసారి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభిస్తున్నప్పటికీ, వచ్చే ఏడాది నుంచి పాఠశాలలను పెంచే అవకాశం కూడా ఉంది.దాంతో ప్రభుత్వ ప్రీ ప్రైమ రీ పాఠశాలల్లో విద్యార్థులసంఖ్య క్రమంగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రీ ప్రైమరీలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లోనే ఒకటో తరగతి నుంచి కొనసాగించే అవకాశం ఉండటంతో ప్రభుత్వ బడుల్లో కూడా వి ద్యార్థుల సంఖ్య పెరగనున్నట్లు తెలుస్తోంది. విద్యా కమిషన్ కూడా ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టాలని ఇటీవల ప్రభుత్వానికి సూచించిన విష యం తెలిసిందే. దీనివల్ల విద్యార్థుల సంఖ్య పెరుగుతుందా..? అన్నది వేచిచూడాలి. ప్రస్తుతం రాష్ట్రంలో ఒక్కో తరగతికి సగటున 6 లక్షల మంది విద్యార్థులున్నారు. ఒకటో తరగతిలో 6 లక్షల మంది చదువుతుండగా? వారిలో 1.66 లక్షల మంది (27.66 శాతం) మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారు

# కేపీహెచ్ బీలో గజం 3 లక్షలా...

**హైదరాబాద్ :** హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలను అధికారులు వేలం వేశారు. ఈ వేలంలో స్థలాలు రికార్డు స్థాయి ధర పలికాయి. వేలంలో గజం ధర భారీగా పలకడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి అని హౌజింగ్ బోర్డు అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా కేపీహెచ్‌బీ-హైటెక్ సిటీ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలకు భారీ డిమాండ్ ఏర్పడింది.కాలనీ ఫేజ్-7లో ఖాళీగా ఉన్న 18ప్లాట్లకు స్థానిక కమ్యూనిటీ హాల్ లో బుధవారం అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. ఇందులో జేఎన్టీయూ నుంచి హైటెక్ సిటీకి వెళ్లే రోడ్డులో హైటెక్ ఆర్వోబీ సమీపంలోని 151.92 గజాల 10వ నంబర్ ప్లాట్ గజం రూ.2.98లక్షలకు అమ్ముడుపోయింది. మొత్తం 18 ప్లాట్లలో 13ప్లాట్లు గజం రూ.2లక్షలకుపైగా పలకగా.. ఐదు ప్లాట్లు గజం రూ.2లక్షలలోపు ధర పలికాయి.18వ నంబర్ ప్లాట్ అత్యల్పంగా రూ.1.14లక్షలకు అమ్ముడుపోగా.. 10 నెంబర్ ప్లాట్ అత్యధికంగా రూ. 2.98లక్షలు పలికింది. మొత్తం ప్లాట్లలో 17ప్లాట్లు కాలనీ ఏడో ఫేజ్ లోనివి కాగా.. ఒక్క ప్లాట్ మాత్రం కైత్లాపూర్ లో ఉంది. అయితే, మొత్తం ప్లాట్ల విస్తీర్ణం 6,236.33 గజాలు కాగా.. వాటి వేలం ద్వారా ప్రభుత్వానికి మొత్తం రూ. 141,36,89,100 ఆదాయం సమకూరింది.ప్లాట్ల వేలంలో మొత్తం 84 మంది పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ప్లాట్ల వేలానికి ఈ స్థాయిలో డిమాండ్ రావటం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారి అని అధికారులు వెల్లడించారు. ఇది హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి డిమాండ్ పెరుగుతున్నట్లు సూచిస్తుందని చెప్పారు. మరోవైపు కేపీహెచ్‌బీ ప్రాంతంలో స్థిరాస్తి విలువ ఎంతగా పెరిగాయో బుధవారం జరిగిన ప్రభుత్వం వేలంలో స్పష్టమైందని వ్యాపారులు పేర్కొంటున్నారు

Edited, Published and Owned by **Ramancharla Srikanth** & Printed by **V. Raj Kumar** at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 & Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **RNI No.: TELTEL/2023/90269**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: telanganashaan331@gmail.com